క్లుప్తంగా

నేడు కాళ్ల మండలంలో ఎన్నికల ర్యాలీ

కాళ్ల: కాళ్ల మండలంలో సోమవారం ఎన్నికల ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహారాజు ఆదివారం తెలిపారు. పెద అమీరం పార్టీ క్యాంప్ కార్యాలయం నుంచి జక్కరం, కాళ్ల మీదగా దొడ్డనపూడి, కాళ్ళకూరు, జువ్వలపాలెం, ఏలూరుపాడు కలవపూడి మండలంలో అన్ని గ్రామాలను కలుపుతూ భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

సీఎం జగన్‌పై దాడిని ఖండించిన ప్రజాప్రతినిధులు

పాలకోడేరు: అలుపెరగని ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి జగనన్నపై దాడి చేయటం సిగ్గుచేటని పాలకోడేరు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు డాక్టర్ డీఆర్ స్వర్ణలత, బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొక్కా రాంబాబు తీవ్రంగా ఖండించారు. ప్రజల గుండెల్లో కొలువైన నాయకుడని, ఆయన్ను ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రజలకు సేవలు చేయడంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు ముందున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 25 వ వార్డులో ఆదివారం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన వారిలో పోతుల జక్రి, యు రవి, కోణాల బన్ను, బాలు, నాని ఉన్నారు.


జగన్ పాలనలో పల్లెల్లో అభివృద్ధి వేగవంతం



దుంపగడప శివారు బోసుకాలనీ, నిమ్మల వారి వీధిలో ప్రచారం చేస్తున్న నాయికులు

ఆకివీడు: వైఎస్ జగన్ పాలనలో పల్లెల్లో అభివృద్ధి వేగవంతమైందని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) అన్నారు. మండలంలోని దుంపగడపలోని నిమ్మల వీధి, బోసు కాలనీల్లో ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ, భీమవరం అసెంబ్లీ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ.మస్తాన్‌వలీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబటి రమేష్, నాయకులు ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించి, ఫ్యాన్ గుర్తురు రెండు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు అట్లూరి సంజయ్, కోయ అయ్యన్న, కవిటం సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, కురెళ్ల పొలు, తవిటినాయుడు, బలరామరాజు, సీతారామరాజు, కొట్టి వీరన్న, మద్దా సుధాకర్, కోనాల కిరణ్, ఉన్నమట్ల ఏసేబు, సూరిశెట్టి కాంతారావు,అజెయ్, చిన్నా, ప్రమిత్, దాసరి వెంకటేష్, తమ్ము రామాంజనేయులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మవారికి బంగారం సమర్పణ



మావుళ్లమ్మవారికి బంగారం సమర్పిస్తున్న భక్తులు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మవారికి పట్టణానికి చెందిన గ్రంధి వెంకటరావు (నానాజి) కుటుంబ సభ్యులు ఆదివారం 8 గ్రాముల బంగారం, 2 ఇత్తడి గరగలు సమర్పించారు. వారికి ఆలయ సిబ్బంది అమ్మవారి ప్రసాదం, రసీదును అందజేశారు. ముందుగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వలంటీర్ల స్వచ్ఛంద రాజీనామా

వీరవాసరం: వీరవాసరం మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుంచి వలంటీర్లు ఆదివారం స్వచ్ఛందంగా రాజీనామాలు సమర్పించారు. ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయ కార్యదర్శులకు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం గ్రామ వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. సేవలందిస్తున్న గ్రామ వలంటీర్లపై టీడీపీ, జనసేన నాయకులు దుర్బుద్ధితో విమర్శలు చేస్తున్నారని అన్నారు. వీరవాసరం మండల వ్యాప్తంగా 50 మంది వలంటీర్లు గ్రామ సచివాలయాల కార్యదర్శులకు తమ రాజీనామా పత్రాలను అందజేశారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ఆకివీడు: అగ్ని ప్రమాదాలు చాలా వరకూ తగ్గాయని, విద్యుత్ షార్టు సర్క్యూట్‌తోనే ప్రమాదాలు సమోదవుతున్నాయని వైద్యుడు కనుమూరి కిరణ్ చెప్పారు. స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద వారోత్సవాల్ని ఆదివారం ఆయన ప్రారంభించారు.అగ్నిమాపక అధికారి వై.నాగేశ్వరరావు, రిటైర్డ్ హెచ్‌ఎం వడ్లమూడి భరద్వాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

పీడిత జనోద్ధరణ కోసం అంబేడ్కర్ కృషి



భీమవరం (ప్రకాశం చౌక్): అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం: ఎస్టీయూ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



వీరవాసరం: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- వార్డుల్లో ఘనంగా అంబేడ్కర్ జయంత్యుత్సవాలు

భీమవరం (ప్రకాశం చౌక్): అంబేడ్కర్ జయంత్యుత్సవాలు ఆదివారం భీమవరంలో వార్డుల్లో ఘనంగా నిర్వహించారు. భీమవరంలో అంబేడ్కర్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహం వద్ద నిర్వహించిన జయంత్యుత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొన్ని అంబేడ్కర్‌కు పూలమాలు వేసి నివాళులర్పించారు. 12వ వార్డులో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత జనోద్ధరణ కోసం అంబేడ్కర్ కృషి చేశారన్నారు. దేశంలో అసమానతలను రూపుమాపేందుకు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి జీవితమంతా పోరాడిన మహనీయుడు అంబేడ్కర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, డా వీరయ్య, గంటా సుందర్ కుమార్, పిల్లి ముసలయ్య, జంగం మాణిక్యాలరావు, దాయాన్ని ప్రకాష్, గుంటి ప్రభువు, భలే ఏసుబాబు, తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, నల్లం రాంబాబు పాల్గొన్నారు.

ఏపీ బహుజన జేఏసీ ఆధ్వర్యంలో

భీమవరం ఏపీ బహుజన జేఏసీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ బహుజన జేఏసీ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ జీవిత చరిత్రపై నిర్వహించిన క్విజ్, వ్యాస రచన పోటీల్లో విజేతలకు ఆయన చేతుల మీదగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ తాళ్లూరి మధు, రాష్ట్ర అధ్యక్షుడు కోనా జోషఫ్, జిల్లా అధ్యక్షుడు ఈది రవికుమార్, గౌరవ అధ్యక్షుడు కాటమ్ స్టాన్లీరాజు, ఉపాధ్యక్షుడు బిరుదుగడ్డ రమేష్‌బాబు, లీగల్ అడ్వయిజర్ కంది కట్ల నాగరాజు, ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ గరికి ముక్కల మేరి అలీషా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

భీమవరం: అంబేడ్కర్ జయంతిని ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి , డా వీరయ్య, గంటా సుందర్ కుమార్, పిల్లి ముసలయ్య, జంగం మాణిక్యాలరావు, దాయాన్ని ప్రకాష్, గుంటి ప్రభువు, భలే ఏసుబాబు, తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, నల్లం రాంబాబు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

భీమవరం: భీమవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సీనియర్ డివిజన్ సివిల్ జడ్జ్ అప్పలస్వామి, జూనియర్ డివిజన్ మొదటి అదనపు సివిల్ జడ్జ్ సురేష్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మొగళ్ళ వెంకట రమణారావు మాట్లాడుతూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్ల కుల, మత వర్గాలకు అతీతంగా న్యాయవాదులందరూ కోర్టుల్లో న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పాకా రమేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ బంటుమిల్లి కృష్ణ, ట్రెజరర్ బడుగు అశోక్ బాబు,న్యాయవాదులు, గుమస్తాలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక అంబేడ్కర్ సెంటరులో బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని ఆయన కాంస్య విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు, లెక్చరర్ పి.అమూల్యరావు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో

ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయి శ్రీనివాస్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి వర్మ, అసోసియేట్ అధ్యక్షుడు జనార్దన్ రావు, ఫైనాన్స్ సెక్రటరీ ప్రసాద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె.వి.రామచంద్రరావు పాల్గొన్నారు.

ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ భీమవరం మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎ.వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ సుమిత్ కుమార్ హాజరై ఘనంగా నివాళులర్పించారు. భీమవరం ఆర్డీఓ భీమవరం మునిసిపాలిటీ ప్రత్యేక అధికారి శ్రీ కె.శ్రీనివాసులు రాజు, అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ యన్.విజయకుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.రాజబాబు, కోశాధికారి డాక్టర్ యంవీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

వీరవాసరం మండలంలో..

వీరవాసరం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం వీరవాసరంతో పాటు రాయకుదురు, కొనితివాడ, మత్స్యాపురి, అండలూరు, చింతల కోటి గరువు, తోలేరు, తోకలపూడిలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో తాడి రాజశేఖర్, గెడ్డం భారతి, మానుకొండ ప్రదీప్ కుమార్, షేక్ సత్తార్ సాహెబ్, చికెలే మంగతాయారు, వీరవల్లి శ్రీనివాస్, నేతల జ్ఞాన సుందరరాజు, గెడ్డం భాస్కర రావు, పోలిశెట్టి సత్యనారాయణ, వెంపల్ల నరసింహమూర్తి, బొంతు రమేష్, చిక్కాల రాజు, బిశెట్టి లక్ష్మి, పాలమూరి బులి రాజు, కోడి నరసింహం, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో వైఎస్ జగన్ పాలన

- ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్,
- ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల



కాళ్ల:కోలనపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పీవీఎల్, ఉమాబాల



ఆకివీడు: ప్రధాన సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కాళ్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అంబేడ్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహారాజు, నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల స్పష్టం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని మండలంలో అన్ని గ్రామాల్లోనూ ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాళ్ల మండలంలో పెద అమీరం, కోలనపల్లిలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహారాజు, నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామ కృష్ణంరాజు, పెద ఆమీరం సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు,వేగేశ్న రవిరాజు, రాజన్ రాజు, వేగేశ్న నాగరాజు, సోమరాజు, సత్యనారాయణరాజు, సుబ్బరాజు, విజయరామరాజు, హరి వర్మ, ఆ గ్రామాల పెద్దలు, పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధకుడు జగన్‌మోహన్‌రెడ్డి

ఉండి: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఆదివారం అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా చెరుకువాడ, ఎన్నార్పీ అగ్రహారం గ్రామాల్లో పీవీఎల్ పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పీవీఎల్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేశారని అన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధకుడు జగన్‌మోహన్‌రెడ్డికి మనమంతా అండగా ఉండాలని పీవీఎల్ అన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కొరపాటి అనిత, చెరుకువాడ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, కొండవేటి సత్యనారాయణ సర్పంచ్‌లు సూరవరపు కనకదుర్గవెంకచాటార్యులు, గోగులమండ చినకృష్ణమూర్తి, నాయకులు జీ సుందర్‌కుమార్, జయమంగళ మహంకాళి, బిల్‌మెరియా, బొడ్డు నాగన్న, మేడిద సాయిజగన్నాథ్, బందెల ప్రమీల, గలావిల్లి ధనుంజయ, మున్నలూరి శ్రీనివాస్, చుక్కా అనిల్, కొక్కిరిగడ్డ క్రాంతి, కోనాల రాజేష్ పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

పాలకోడేరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకోవాలని పాలకోడేరు ఎస్సై నాలం శ్రీనివాసరావు యువతకు పిలుపునిచ్చారు.మోగల్లులో ఆదివారం నిర్వహించిన అంబేడ్కర్ జయంత్యుత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గ్రామ పురవీధుల్లో యూత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. న్యాయవాది నేతల శ్యామ్ కుమార్, దుండి సంజీవ్, జాలే సునీత, చిల్లా రత్నరాజు, మైలా బత్తుల వెంకట్రావు, గోడిభూషణం, కేదాసి చిట్టిబాబు, డేవిడ్, మల్లా సుబ్బారావు, గుండుగొల్లు కిరణ్, గోడి రవి, పోలుకొండ వెంకటరత్నం, సుందర్, చిల్లా రాజు, ఎం సునీల్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ అందరివాడు

ఆకివీడు: అంబేడ్కర్ అందరివాడని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, భీమవరం అసెంబ్లీ పరిశీలకులు మోటుపల్లి గంగాధరారావు అన్నారు. స్థానిక ప్రధాన సెంటర్‌లో పెదపేట అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో మండా ఏసోబు సహకారంతో అంబేడ్కర్ జయంతిని ఆదివారం వైభవంగా నిర్వహించారు. తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్ కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ. మస్తాన్ వలీ, పట్టణ వైసీపీ అధ్యక్షులు అంబటి రమేష్, జేసీఎస్ కన్వీనర్‌లు శిరపు శ్రీనివాస్, పుప్పాల పండు, నగర పంచాయతీ వైస్‌చైర్మన్ వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, జీ.ధనరాజు, ఎరిచర్ల గ్లాడ్‌సన్, బొండాడ వెంకటేశ్వరరావు, కట్టా రవి, గుండుగొలను సావిత్రి, విల్సన్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

ఉండి: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ జనరల్ సెక్రటరీ, మాజీ ఎంపీటీసీ కనపాల యేసు ఆధ్వర్యంలో వాండ్రం అరుంధతీపేటలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సాల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కనపాల యేసు యోహాను, కనపాల బాబూరావు, ముస్కూడి బాబి, కొడమంచిలి కృపావరం, కనపాల సామ్యేలు,చిన్నా పాల్గొన్నారు.



ఉండి: చెరుకువాడలో మాట్లాడుతున్న పీవీఎల్



పాలకోడేరు: మోగల్లులో నివాళులర్పిస్తున్న ఎస్సై



ఉండి: వాండ్రంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన దృశ్యం

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



18వ వార్డు నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: భీమవరం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 18వ వార్డుకు చెందిన టీడీపీ, జనసేన శ్రేణులు భారీగా ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అవార్డు మాజీ కౌన్సిలర్ కోడె యుగంధర్, విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 నుంచి 2009 వరకు, 2019 నుంచి నేటి వరకు భీమవరం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులు ల్యాండ్ మార్క్‌గా కనిపిస్తున్నాయన్నారు. భీమవరంలో 2053 నాటికి పెరిగే జనాభాను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యాలను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్మించామన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన చేశారని, ప్రజలంతా ఆయనను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు నడుం బిగించాలని, అదే మాదిరిగా నియోజకవర్గంలో తనను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడె శ్రీధర్, కోడె సతీష్, బొక్కా రామకృష్ణ పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీలో చేరిన ముస్లిం సోదరులు: పట్టణంలోని 18వ వార్డుకు పలువురు ముస్లిం సోదరులు అవార్డు మాజీ కౌన్సిలర్ కోడె యుగంధర్, విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్ సలీం, ఎస్.కె రోషన్, ఎండి జిలాని, కాపు నాని, షేక్ చోటి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉండి: కోలమూరు 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ ఫీడర్ వార్షిక మరమ్మత్తుల కారణంగా ఉండి శివారు ప్రాంతమైన పులిగుమ్మలో సోమవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు.

వైఎస్సార్ సీపీలో బీసీలకు సముచిత స్థానం



ఆకివీడు గౌడ శెట్టిబలిజ ఆత్మీయ సభలో గూడూరి ఉమాబాల, పీవీఎల్‌కు సత్కారం

ఆకివీడు: వెనుక బడిన కులాల్ని అణగదొక్కిన పార్టీలకు ఈ ఎన్నికల్లో అడ్రస్ లేకుండా చేయాలని నర్సాపురం పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల పిలుపునిచ్చారు. స్థానిక గౌడ, శెట్టిబలిజ కమ్యూనిటీ హాలులో ఆదివారం ఆత్మీయ సభ నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ దేశ చరిత్రలో బీసీలను గుర్తించి సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అత్యధిక ఎంపీ సీట్లు, ఎమ్మెల్యే సీట్లు బీసీలకు కేటాయించి జగన్ చరిత్ర సృష్టించారన్నారు. వైఎస్సార్ సీపీ తరఫున పోటీలో ఉన్న బీసీ అభ్యర్థులను అన్ని బీసీ కులాలు ఐక్యంగా ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. ఉండి అసెంబ్లీ అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ బీసీలను వెనుక బడిన కులాలుగానే గత ప్రభుత్వాలు, పార్టీలు చూశాయన్నారు. బీసీలంటే బ్యాక్ బోన్ క్లాసెస్‌గా గుర్తించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. నర్సాపురం పార్లమెంట్ రాజకీయ చరిత్రలోనే బీసీ మహిళా అభ్యర్థిని గూడూరు ఉమాబాలను పోటీలో నిలబెట్టి రాజకీయ చరిత్రను జగన్ తిరగరాశారన్నారు. బీసీలంతా ఐక్యంగా ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 12వ వార్డు కౌన్సిలర్, నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు కట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సభలో పలువురు మాట్లాడారు. బీసీలంతా వైఎస్సార్‌సీపీకి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భీమవరం అసెంబ్లీ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అంబటి రమేష్, బీసీ సంఘ నాయకులు బడుగు బాలాజీ, జోగి నాగరాజు, రాజులపూడి వెంకటేశ్వరరావు, బొక్కా శ్రీను, అంగర శంకర్, వర ప్రసాద్, పెద్ది శ్రీను, నంగేడ్ల ఏడుకొండలు, చిట్టిబొమ్మచిన్నా, దొంగ నాగబాబు, కడలి శంకర్, కట్టా సత్యనారాయణ,కారింకి ఏసు, ఈర సత్యనారాయణ, కాగిత రాధాకృష్ణ, మహేష్ పాల్గొన్నారు.